నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

గురువారం, 30 నవంబర్, 2023 THURSDAY, NOVEMBER 30, 2023 | RANGAREDDY | పేజీలు : 8 PAGES


| రంగారెడ్డి జిల్లా.. | |
|---|---|
| నియోజకవర్గాల సంఖ్య | 8 |
| బరిలో నిలిచిన అభ్యర్థులు | 209 |
| మొత్తం ఓటర్ల సంఖ్య | 35,23,219 |
| పోలింగ్ కేంద్రాలు | 3,453 |

| వికారాబాద్ జిల్లా | |
|---|---|
| నియోజకవర్గాల సంఖ్య | 4 |
| బరిలో నిలిచిన అభ్యర్థులు | 61 |
| మొత్తం ఓటర్ల సంఖ్య | 9,60,376 |
| పోలింగ్ కేంద్రాలు | 1133 |



# ఓటేద్దాం..



**అసెంబ్లీ ఎన్నికల** ప్రక్రియలో భాగంగా నేడు నిర్వహించే పోలింగ్‌కు ఉమ్మడి జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. రంగారెడ్డి జిల్లాలోని 8 అసెంబ్లీ స్థానాల్లో 209 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 35,23,219 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనుండగా.. 3,453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే వికారాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు 61 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. జిల్లాలో మొత్తం 9,60,376 ఓటర్లుండగా.. 1133 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఎన్నికల సిబ్బందికి సామగ్రిని అప్పగించగా.. వారు వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వేయాలని ఉన్నతాధికారులు, మేధావులు పిలుపునిచ్చారు.

-రంగారెడ్డి, నవంబర్ 29(నమస్తే తెలంగాణ)



లోపలి పేజీల్లో..

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఉమ్మడి జిల్లా యంత్రాంగం
- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు



బొంరాస్‌పేటలో ఏర్పాటు చేసిన మాడల్ పోలింగ్ కేంద్రం



ఎన్నికల సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది

## ధరణి లేకుంటే దందాలే..

క్షణాల్లో రిజిస్ట్రేషన్.. నిమిషాల్లో మ్యుటేషన్.. ఇది ధరణి ప్రత్యేకం.. ఇంత మంచి పోర్టల్‌ను తొలగించి.. పాత పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొస్తే మళ్లీ దందాల రాజ్యం వస్తుందని, భూ సమస్యలు పెరుగుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చస్తున్నారు. కొందరు మళ్లీ పాత పద్ధతిని తీసుకొస్తామని చేస్తున్న ప్రకటనలు సరికాదన్నారు. తమ భూములు లాక్కోవాలని.. హక్కులు హరించాలని చూస్తే సహించేది లేదన్నారు. పహాణీ, ఆర్వోఆర్ నకలు పుట్టించి మా భూములపై బినామీలు రుణాలు తీసుకొని కష్టాల పాలు చేసిన వ్యవస్థ తమకొద్దంటున్నారు. గతంలో రెవెన్యూ అధికారులతో పడిన కష్టాలను గుర్తు చేసుకుంటున్నారు.

-రంగారెడ్డి, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్..

- మళ్లీ భూ సమస్యలు పుట్టుకొస్తాయంటున్న అన్నదాతలు
- లంచాలకూ ఆస్కారం
- ధరణితో నిమిషాల్లోనే భూ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్



## 3 గంటల కరెంట్‌తో కాళ రాత్రులే..

**మూడు గంటల కరెంట్‌తో** ఎకరం పొలం కూడా పారక... భూములన్నీ బీడుగా మారుతాయని రైతులు చెబుతున్నారు. ఇక 10 హెచ్‌పీ బోరు మోటర్లతో మోయలేని భారం పడుతుందని, దీంతో అప్పలు చేయాల్సి దుస్థితి వస్తుందని వారు ఆందోళన పడుతున్నారు. టెన్ హెచ్‌పీ మోటర్లు నడిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయని, సబ్ స్టేషన్లలో బ్రేక్‌డౌన్లు ఖాయమని వాపోతున్నారు. దీంతో పంటలు ఎండిపోయి అప్పల పాలు కాక తప్పదని చెబుతున్నారు. ఇప్పడిస్తున్న 24 గంటల కరెంట్ కొనసాగాలని కోరుకుంటున్నారు.

-రంగారెడ్డి, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్..

- పొలం తడవదు.. పంటలు పండవు
- భూములన్నీ బీడుగా మారుతాయి..
- 10 హెచ్‌పీ మోటర్లతో రైతులపై మోయలేని భారం
- 24 గంటల కరెంట్ సరఫరానే కొనసాగాలటున్నఅన్నదాతలు

